


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 10 ఫిబ్రవరి 2022 సంపుటి: 03 సంచిక: 158 పేజీలు: 4 వెల: రూ 3-00


## చింతామణిపై హైకోర్టు విచారణ


రెండు వారాలకు కేసు వాయిదా

అమరావతి,ఫిబ్రవరి9): ఆంధ్రప్రదేశ్‌లో చింతామణి నాటకం నిషేధించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు బుధవారం ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. నరసాపురం ఎంపీ రఘురామకృష్ణ రాజు వేసిన ఈ పిటిషన్‌పై న్యాయవాది ఉమేష్ చంద్ర వాదనలు వినిపించారు. అదే సమయంలో నిషేధాన్ని సమర్థిస్తూ ఆర్యవైశ్య సంఘాల తరఫున 3 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇంప్లీడ్ పిటిషన్లపైనా ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే, ఇంప్లీడ్ పిటిషన్లపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. 100, 200 పిటిషన్లు వేస్తారా అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. విచారణను సాగదీసేందుకే ఈ ఇంప్లీడ్ పిటిషన్లు వేస్తున్నారా అని హైకోర్టు ప్రశ్నించింది. సీనియర్



న్యాయవాది వేదుల వెంకటరమణ వేసిన ఇంప్లీడ్ పిటిషన్ ను హైకోర్టు అనుమతించింది. తాము కేవలం అభ్యంతరం ఉన్న పాత్రను మాత్రమే నిషేధించాలని కోరుతున్నామని న్యాయవాది ఉమేష్ చంద్ర కోర్టుకు తెలిపారు. మొత్తం నాటకాన్ని ఎలా నిషేధిస్తారని ప్రశ్నించారు. కన్యాశుల్కం నాటకంలో అభ్యంతరాలు న్నాయని చెబితే మొత్తం నాటకాన్ని నిషేధిస్తారా అని ప్రశ్నించారు న్యాయవాది. అలాగే రామాయణంలో అభ్యం తరకర పాత్రలు ఉన్నాయని రామాయణాన్ని నిషేదించ మంటే ఎలా అని ప్రశ్నించారు న్యాయవాది ఉమేష్. 100 సంవత్సరాల నుంచి ప్రదర్శిస్తున్న నాటకాన్ని ఎలా నిషేధిస్తారని ప్రశ్నించారు.

## ఆంధ్రప్రదేశ్ కోణంలో ఇది చెత్త బడ్జెట్: విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ కోణంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్.. చెత్త బడ్జెట్ అని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వి. విజయసాయిరెడ్డి అన్నారు. రాజ్యసభలో బుధవారం కేంద్ర బడ్జెట్‌పై చర్చ కొనసాగుతోంది. చర్చలో పాల్గొన్న ఎంపీ వి.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశ పరిచిందని అన్నారు. ఆత్మ నిర్భరత కేంద్రానికే కాదు రాష్ట్రాలకూ అవసరమేనని తెలిపారు. సెస్‌లు, సర్‌ఛార్జ్‌ల పేరుతో రాష్ట్రాల పన్ను వాటా తగ్గించారని తెలిపారు. పెట్రోల్ విషయంలో ట్యాక్స్ వాటా 40 శాతం తగ్గిందని చెప్పారు. 2010-2015 మధ్య ఏపీ షేర్ 6.9 శాతం కాగా, 2015-2020 నాటికి ఏపీ పన్నుల వాటా 4.3 శాతానికి పడిపోయిందని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. వ్యవసాయంపై ఏపీ ప్రభుత్వం 5.9 శాతం నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. కానీ, కేంద్రం వెచ్చిస్తోంది 3.9 శాతం మాత్రమేనని చెప్పారు. విద్య కోసం ఏపీ 11.8 శాతం ఖర్చుచేస్తుంటే కేంద్రం 2.6 శాతం ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లోనూ కేంద్రం కంటే రాష్ట్రామే ఎక్కువ ఖర్చు చేస్తోందని చెప్పారు. ఏపీ ప్రభుత్వంపై కేంద్రం సవతి ప్రేమ చూపిస్తోందని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.

## ఏపీకి జరిగిన అన్యాయంపై ఎందుకు చర్చించడం లేదు: ఉండవల్లి

రాజమండ్రి: విభజన సమయంలో ఏపీకి అన్యాయం జరిగిందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ విమర్శించారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రాన్ని విభజించాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలు బీజేపీకి మద్దతుగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై ఎందుకు చర్చించడం లేదని ఆయన ప్రశ్నించారు. చర్చ లేకుండా బిల్లు ఎలా ఆమోదిస్తారన్నారు. రాజధాని లేకుండా విభజన ఎలా చేస్తారని నిలదీశారు. ఇప్పటికైనా వైసీపీ ఎంపీలు రాష్ట్ర సమస్యలపై పోరాడాలని ఉండవల్లి సూచించారు.ఏపీ అంటే కేంద్రానికి అంత అలుసా? అని ఉండవల్లి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రధాని మోదీ స్వయంగా చెప్పినా మనవాళ్ళకు నొప్పిలేదన్నారు. రాష్ట్ర విభజనపై నరేంద్రమోదీ వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. ప్రశ్నించే ప్రాంతీయ పార్టీల నేతలపై బీజేపీ కేసులు పెడుతోందని, రాబోయే రోజుల్లో ఏపీని అసలు పట్టించుకోరని ఉండవల్లి అన్నారు. రాష్ట్రంలో ఫిబ్రవరిలోనే విద్యుత్ కోతలు ఇలా ఉంటే...వచ్చే మూడు నెలల్లో పరిస్థితి ఏమిటో తెలియడంలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి కేంద్రానికి ఎందుకు భయపడుతున్నారో అర్థం కావట్లేదని ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు.




## అబద్ధానికి ప్యాంట్, షర్ట్ వేస్తే అచ్చం జగన్‌రెడ్డిలాగే ఉంటుంది: లోకేష్



అమరావతి: అబద్ధానికి ప్యాంట్, షర్ట్ వేస్తే అచ్చం జగన్‌రెడ్డిలాగే ఉంటుందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతూ మోసం చేయడమే జగన్‌రెడ్డి నైజమన్నారు. చంద్రబాబు 2018లోనే అంగన్‌వాడి టీచర్లు, ఆయాల జీతాలు పెంచారన్నారు. అంగన్‌వాడి టీచర్ల జీతాన్ని రూ.7,500 నుంచి రూ. 10,500కు పెంచారన్నారు. అలాగే ఆయాల జీతాన్ని రూ.4500 నుంచి రూ.6వేలకు పెంచారన్నారు. టీడీపీ ఘనతను జగన్‌రెడ్డి ఖాతాలో వేసుకునే ప్రయత్నాలు మానుకుని.. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని నారా లోకేష్ సూచించారు.

## ఉపాధ్యాయులు ఉప్పెనలా ఉద్యమిస్తున్నారు: ఎంపీ రఘురామ




న్యూఢిల్లీ: ఉపాధ్యాయులు ఉప్పెనలా ఉద్యమిస్తున్నారని నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ గతంలో కలెక్టరేట్ల ముట్టడిలో కూడా ఉపాధ్యాయులు ముందుకు వచ్చారని, టీచర్స్‌ను అరెస్ట్ చేశారు కానీ నలుగురు ఉద్యోగ సంఘాల నాయకులను మాత్రం అరెస్ట్ చేయలేదని విమర్శించారు. ఆశితోష్ మిశ్రా నివేదిక ఇవ్వలేదు... దగా కోరు నాయకులను పక్కన పెట్టి ఉపాధ్యాయులు ఉద్యమం చేస్తున్నారన్నారు. 1 లక్ష 98 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం జగన్ చెబుతున్నారని, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగులు ఇచ్చాం అంటున్నారు.. అవసరం లేని ఉద్యోగాలు సృష్టించారని రఘురామ విమర్శించారు. 62 ఏళ్లు అవసరం లేదు.. 60 ఏళ్లు సరిపోతుందంటూ ఉద్యోగులు ఛీ కొడుతున్నారన్నారు. ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను వైసీపీ కార్యకర్తలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది మంచిది కాదని టీచర్స్ అంటున్నారన్నారు. ఉద్యోగులకు చేసిన వాగ్ధానాలు నిలబెట్టుకోవాలని రఘురామ సూచించారు.

## సీఎం వైఎస్ జగన్‌తో భేటీ కానున్న మంత్రి పేర్ని నాని

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని నాని భేటీ కానున్నారు. రేపు(గురువారం) టాలీవుడ్‌కు చెందిన సినీ పెద్దలు మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున అక్కినేనితో పాటు పలువురు ప్రముఖు సీఎం జగన్‌ను కలిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పేర్ని నాని సీఎం జగన్‌ను కలిసి కమిటీ నిర్ణయాలను వివరించనున్నారు. కాగా ఈ సమావేశంలో సినిమా టికెట్ల ధరలు, ఇతర అంశాలపై సీఎం జగన్‌తో ఇండస్ట్రీ పెద్దలు చర్చించనున్నారు. ఇప్పటికే ఇండస్ట్రీ పెద్దల కోరిక మేరకు టికెట్ల ధరల్లో కమిటీ మార్పులు చేసినట్లు సమాచారం.



## అనుమతితో పనిలేకుండా అప్పులు చేస్తున్న ఏపీ సర్కార్: దేవినేని ఉమ

విజయవాడ: వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వరరావు ట్విట్టర్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అనుమతితో పనిలేకుండా రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తోందని ఆరోపించారు. రుణసేకరణలో నిబంధనలు బేఖాతర్ చేస్తూ.. అదనపు అప్పుల కోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తోందన్నారు. సీఎం జగన్ అన్నినిధులూ దారిమళ్లిస్తూ.. పాలనా వైఫల్యంతో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి నిండాముంచేశారని మండిపడ్డారు. చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ఉందా? అని దేవినేని ఉమ ప్రశ్నించారు."మా రాష్ట్రానికి అదనపు నిధులు ఇవ్వండి. మా ప్రాజెక్టులకు అనుమతులివ్వండి. మా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చేలా చూడండి"... ఏ ముఖ్యమంత్రైనా ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిసినప్పుడు కోరేది ఇవే! కానీ... మన రాష్ట్రం తీరే వేరు! "మాకు అప్పులు ఇవ్వండి. అదనపు అప్పులకు అనుమతిఇవ్వండి. మా అప్పులకు అడ్డులేకుండా చూడండి"... కేంద్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ కోరుతున్నది ఇదే! తప్పుడు మార్గాల్లో అప్పుల మీద అప్పులు చేస్తున్న వైసీపీ సర్కారుకు అవేవీ చాలడంలేదు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు రూ.27,325 కోట్ల అదనపు అప్పులకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని జగన్ కోరారు. ఈ విషయాన్ని కేంద్రమే పార్లమెంటులో వెల్లడించింది. అంతేకాదు... గతనెల 3వ తేదీన జగన్ అప్పులకు అనుమతి కోరేందుకే ఢిల్లీకి వచ్చారని తెలిపింది. రెండున్నరేళ్లుగా జగన్ సర్కారు అప్పులు చేయడమే పనిగా పెట్టుకుంది. ఆ అప్పుల అసలు, వడ్డీలు చెల్లించడానికే ఖజానా సరిపోవడంలేదు. 'తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారు.



## ఉపాధ్యాయ సంఘాల బండారం బయటపెట్టిన పీఆర్సీ స్టీరింగ్ కమిటీ



అమరావతి: ఉపాధ్యాయ సంఘాల బండారం పీఆర్సీ స్టీరింగ్ కమిటీ బయటపెట్టింది. హెచ్‌ఆర్‌ఏ విషయంలో తెలంగాణకు సమానంగా తెచ్చుకున్నామని.. పీఆర్సీ ఐదేళ్లకు ఒకసారి ఇచ్చేలా చూశామని పీఆర్సీ జేఏసీ నేతలు అన్నారు. అదనపు పెన్షన్, సీసీఏ కూడా వచ్చిందన్నారు."ఉపాధ్యాయ సంఘాలు ప్రతి అంశంలో చర్చల్లో పాల్గొన్నాయి. అప్పుడే ఉపాధ్యాయ సంఘాలు చర్చల నుంచి బయటకు రావాల్సింది. ఫిట్‌మెంట్‌పై అప్పుడే బయటకు వచ్చి చెప్పాల్సింది. సమ్మె విరమించుకుందామని కూడా ఉపాధ్యాయ సంఘాలు చెప్పాయి. ఉపాధ్యాయుల ఆందోళనలో వేరే శక్తులు ఉన్నాయని" పీఆర్సీ జేఏసీ నేతలు అన్నారు.ఉపాధ్యాయ ముసుగులో దుష్ప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నిర్ణయంలోనూ 20 మంది అభిప్రాయం మేరకే ముందుకెళ్లామన్నారు. మెరుగైన ప్రయోజనం వచ్చింది కాబట్టే సమ్మె విరమించామన్నారు. ఉపాధ్యాయ సంఘాలు మంత్రులు పక్కన కూర్చుని మాట్లాడలేదా? గ్రాట్యుటీ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై చర్చ జరిగినప్పుడు మీకు తెలియదా?. అన్నింటికీ ఒప్పుకుని ఇప్పుడు ఇలా మాట్లాడతారా అంటూ ఉపాధ్యాయ సంఘాలను పీఆర్సీ జేఏసీ నేతలు నిలదీశారు.

## బడ్జెట్‌లో అమరావతికి కేటాయింపులు ఏవీ

బడ్జెట్ తీరుకు నిరసనగా విజయవాడలో సిపిఎం దీక్షలు

విభజిత ఏపికి న్యాయం చేయాలని డిమాండ్



విజయవాడ,ఫిబ్రవరి9(: రాజధాని అమరావతికి బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడం దారుణమని సిపిఎం తీవ్రంగా దుయ్యబట్టింది. బడ్జెట్ కేటాయింపులకునిరసనగా విజయవాడలో సీపీఎం నిరాహార దీక్షకు దిగింది. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ... కేంద్ర బడ్జెట్‌లో రాజధానికి ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. బడ్జెట్‌ను రివైజ్ చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజధాని అమరావతిలోనే పెట్టాలన్నారు. చీకట్లో విభజన జరిగింది అని అంటున్నారని... అప్పుడు వీరు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రాజధాని, రైల్వేకు ఏమి ఇవ్వలేదని, సిగ్గు లేకుండా ఇప్పుడు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విజయసాయి రెడ్డి ఊరికే మాట్లాడటం కాదని, అందర్నీ కలుపుకి ఢిల్లీ తీసుకువెళ్ళాలన్నారు. రాజధాని ఇక్కడే కొనసాగించి...అభివృద్ధి చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సీపీఎం నేత బాబురావు మాట్లాడుతూ... రాజధాని అమరావతిలో తట్టెడు మట్టి కూడా ఈ ప్రభుత్వం వెయ్యలేదన్నారు. విభజన పాపంలో బీజేపీ పాత్ర కూడా ఉందని ఆరోపించారు. విభజన హామీలు అమలు చేయకుండా మోసం చేశారన్నారు. అమరావతిని బీజేపీ మద్దతు అంటుందని... మరి నిధులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. బీజేపీది ద్వంద్వ వైఖరన్నారు. ఏపీలో ఒక విధానం, కేంద్రంలో మరో విధానమన్నారు. మోదీని కనీసం ప్రశ్నించలేని దుస్థితిలో జగన్ ఉన్నారని బాబురావు విమర్శలు గుప్పించారు.

# సంపాదకీయం

గురువారం 10 ఫిబ్రవరి 2022

## మోడీ వ్యాఖ్యలపై మంటలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, లోక్ సభలో, రాజ్యసభలో, కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ, విమర్శలు గుప్పించారు. వ్యంగ్యాస్త్రాలతో విరుచుకు పడ్డారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, జనవరి 31న పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చే సందర్భంలో మోడీ, ఇతర పార్టీలు అన్నింటినీ పక్కన పెట్టి ఒక్క కాంగ్రెస్ పార్టీనే టార్గెట్ చేశారు. తెలంగాణ, ఏపీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన. పార్లమెంట్ చరిత్రలో అదో చీకటి అధ్యాయం అనేది ఆంధ్రుల వాదన. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ అత్యుత్తమ ఫలం అనేది తెలంగాణ వాదుల వాయిస్. విభజన జరిగి ఏడేళ్లు గడిచింది. ప్రస్తుతానికి పెద్దగా సమస్యలేమీ లేవు. ఆనాటి గాయాలన్నీ దాదాపుగా మానిపోయాయి. అలాంటిది.. పార్లమెంట్‌లో ప్రధాని మోడీ మరోసారి ఆ గాయాన్ని గెలికారు. కాంగ్రెస్‌ను విమర్శించే క్రమంలో.. ఏపీ విభజన జరిగిన తీరును తీవ్రంగా విమర్శించారు. వందేళ్ళ వరకు మళ్ళీ అధికారంలోకి రారాదని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుందని వ్యంగ్య బాణాలు సందించారు. ధన్యవాదాల తీర్మానంపై చర్చను ప్రారంభించిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, రాహుల్ గాంధీ,వందేళ్ళ అయినా బీజేపీ తమిళనాడులో అధికారంలోకి రాలదు అంటూ చేసిన వ్యాఖ్యలకు సమాధానంగా మోడీ, తమిలనాడు సహా ఏఏ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఎంతెంత కాలంగా, ఎన్నెన్ని దశాబ్దాలుగా అధికానికి దూరంగా వుందో చదివి వినిపించారు. కాంగ్రెస్ పార్టీ, వరస ఓటముల నుంచి గుణ పాఠం నేర్చుకోలేదని, అహంకారం చంపుకోలేదని ఘాటైన విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీని విమర్శించే క్రమంలో ఆంధ్ర ప్రదేశ్ విభజన అంశాన్ని ఒకసారి కాదు రెండు సందర్భాలలో ప్రముఖంగా ప్రస్తావించారు. బీజేపీ, రాష్ట్ర విభజనకు వ్యతిరేకం కాదంటూనే, రాష్ట్ర విభజన జరిగిన తీరును ఇన్నేళ్ళ తర్వాత తప్పు పట్టారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజనకు ముందు, అటల్ బిహారీ వాజపేయి హయాంలో ఎలాంటి రగడ,రాద్ధాంతం లేకుండా మూడు రాష్ట్రాల విభజన, మూడు కొత్త రాష్ట్రాల ఏర్పాటు జరిందని అన్నారు. ఒక పద్దతి ప్రకారం అందరితో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చించి జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ విభజన, అందుకు భిన్నంగా జరిగిందని అన్నారు. అందుకే రాష్ట్ర విభజన జరిగిన ఇన్నేళ్ళ తర్వాత ఇప్పటికి కూడా, రెండు రాష్ట్రాలు నష్ట పోతున్నాయని, మోడీ రాజ్య సభలో సంచలన రాజకీయ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పాటుకు మేం వ్యతిరేకం కాదు. వాజ్‌పేయీ ప్రభుత్వం కూడా 3 రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. శాంతియుతంగా అందరూ కలిసి కూర్చుని, చర్చించి ఆ రాష్ట్రాల ఏర్పాటు బిల్లులను పాస్ చేశారు. కానీ ఏపీ, తెలంగాణ విషయంలో అలా జరగలేదు. నాడు కాంగ్రెస్ హయాంలో సభలో మైకులు ఆపేశారు. కాంగ్రెస్ సభ్యులు పెప్పర్ స్ప్రే కొట్టారు. ఎలాంటి చర్చ లేకుండా ఏపీని విభజించారు. విభజన తీరుతో ఏపీ, తెలంగాణ ఇప్పటికీ నష్టపోతున్నాయి. కాంగ్రెస్ అహంకారం, అధికార కాంక్షకు ఇదే నిదర్శనం. ఏపీ విభజన తీరు సరిగా లేదు. సరిగా విభజన జరిగి ఉంటే రెండు రాష్ట్రాలకు సమస్యలు వచ్చేవి కావు'' అని కాంగ్రెస్‌ను ఉద్దేశించి మోదీ దుయ్యబట్టారు.అంతకు ముందు లోక్ సభలోనూ ప్రధాని మోడీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించి రాజకీయ ప్రయోజనం పొందాలని చూసిందని, అయితే, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్' పార్టీని ఆదరించ లేదని అన్నారు. "తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి మీరు క్రెడిట్ తీసుకుందామనుకున్నారు కానీ అక్కడి ప్రజలు మిమ్మల్ని అంగీకరించలేదని''కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి మోడీ అన్నారు'.అయితే, తెలంగాణలో తెరాస,బీజేపీల మధ్య యుద్ధ వాతావరణం నెలకొని ఉన్న సమయంలో ప్రధాని మోడీ, ఇలాంటి సంచలన వ్యాఖ్యలు ఏ ఉద్దేశంతో చేశారు, అనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంసమైంది. ఏదో విధంగా తెలంగాణ సెంటిమెంట్'ను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నం చేస్తున్న సమయంలో, మోడీ చేసిన వ్యాఖ్యలు తెరాస అంబుల పొదిలో మరో అస్త్రంగా మారే ప్రమాదం ఉందని పరిశీలకులు అంటున్నారు. అలాగే, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేది లేకుండా చేసేందుకు, మోడీ, కేసీఆర్ మధ్య సీక్రెట్ డీల్ నడుస్తోందని, సీఎల్పీ నేత రేవంత్ రెడ్డి చేస్తున్న విమర్శలు నిజమని మోడీ వ్యాఖ్యలు నిరుప్సితున్నాయని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. సడెన్‌గా ఏడేళ్ల తర్వాత మోదీ రాష్ట్ర విభజనపై పార్లమెంట్‌లో ఎందుకు మాట్లాడినట్టు? అనే చర్చ నడుస్తోంది. అదే సమయంలో ఆ రోజు అసలేం జరిగిందనేది మరోసారి గుర్తు చేసుకుంటున్నారంతా. మోదీ చెప్పిందంతా నిజమే. ఆ రోజు పార్లమెంట్ తలుపులు మూసేశారు. పార్లమెంట్ లైవ్ ప్రసారాలు ఆపేశారు. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎంపీలు ప్రాంతాల వారీగా విడిపోయారు. సభలో లొల్లిలొల్లి..గొడవ గొడవ. పేపర్లు చినిగాయి.. మైకులు, కుర్చీలు విరిగాయి. ఆనాడు ప్రత్యేక తెలంగాణకు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఏపీ తరఫున అప్పటి బీజేపీ ఎంపీ, ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సభలో ఆంధ్రుల ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడే ప్రయత్నం చేశారు. చర్చ కోసం పట్టుబట్టారు. అయినా, ఆయన వేదన అరణ్య రోదనే అయింది. సభలో ఆంధ్రుల గొంతు నులిమేశారనే విమర్శ ఉంది. ఇక, విభజన బిల్లును అడ్డుకునేందుకు ఆనాటి కాంగ్రెస్ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సభలో పెప్పర్ స్ప్రే చల్లి చివరి ప్రయత్నం చేశారు.

# గ్రామ రెవెన్యూ సేవకులకు కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలి: సి ఐ టి యూ




డోన్ గ్రామ అ రెవెన్యూ సహాయకుల కు కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని,నామినీలను వీఆర్ఏలు నియమించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం సంఘం మండల నాయకులు నాయుడు అధ్యక్షతన నిర్వహించారు,ఈ దీక్ష కార్యక్రమాలను సి ఐ టి యు మండల అధ్యక్షులు నాగమయ్య గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల కార్యదర్శి ఇ రామచంద్రుడు ప్రారంభించారు,ఈ దీక్ష కార్యక్రమాలకు సిపిఎం పార్టీ నాయకులు శ్రీకాంత్ పాల్గొని మద్దతు తెలియజేశారు,అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ రెవెన్యూ సహాయకుల కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని డీఏ తో కలిపి వేతనాలు చెల్లించాలని, 65 సంవత్సరాలు నిండి చనిపోయిన వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు తెలిపారు, రాష్ట్రవ్యాప్తంగా 22 వేల మంది వివో లు పనిచేస్తున్నారని అధికారంలోకి రాకముందు పాదయాత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రు ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వివో ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వన్ సెవెన్ గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ రెవెన్యూ సహాయకులు 10,500 రూపాయల వేతనంతో వారి కుటుంబాల జీవనం చాలా అగమ్యగోచరంగా తయారైంది అని నేడు ఆకాశాన్నంటుతున్న ధరలు చూస్తుంటే వారి కుటుంబాల జీవితాలు చీకటిలో ముక్కుతూ రెవెన్యూ వ్యవస్థను జరుగుతున్నటువంటి గ్రామ రెవెన్యూ సహాయకుల జీవితాలను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నదని వారన్నారు పక్కడ ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ సహాయకుల 30 శాతం వేతనాలు పెంచిందని వారు గుర్తు చేశారు కానీ కానీ ఇక్కడ ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినటువంటి డీ ఏ లను రికవరీ చేయడం చాలా దుర్మార్గమైన రాష్ట్ర హైకోర్టు చెప్పిన విధంగా డి ఏ రికవరీ నిలిపివేసి ఇంత వరకు రికవరీ చేసిన డి ఏ వారి వేతనాల్లో జమ చేయాలని వారు కోరారు అనేక సందర్భాలు గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర మంత్రులకు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని గత్యంతరం లేకనే ఈ ప్రభుత్వానికి గ్రామ రెవెన్యూ సహాయకుల సత్తా చూపాడానికి సమ్మె నిర్వహిస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల అన్ని ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలను సమీకరించి పెద్ద ఎత్తున ఇస్తామని వారు హెచ్చరించారు. దీక్షలో కూర్చున్నవారు రామచంద్రుడు మధు బాబు శివ శంకర్ వరప్రసాద్ శివ శంకర్ నాయుడు నాగరత్నమ్మ ఈ ఈ కార్యక్రమంలో శ్రీను ను సిద్దు విజయ్ అధిక సంఖ్యలో గ్రామ రెవెన్యూ సహాయక కులు పాల్గొన్నారు

# జగన్ కు రోజా స్వీట్ వార్నింగా..?



ఎప్పటికప్పుడు సమస్యలు ఎదుర్కొంటున్నారు. లేటెస్ట్‌గా తన ప్రధాన ప్రత్యర్థి, తమ పార్టీకే చెందిన చక్రపాణిరెడ్డికి శ్రీశైలం బోర్డు ఛైర్మన్ పదవి కట్టబెట్టడం రోజాకు మింగుడుపడని అంశమే. జగనన్న సైతం తనకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులను ఎంకరేజ్ చేస్తుండటంపై రోజా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. ఒక దశలో.. రోజా వైసీపీని వీడేందుకూ సిద్ధమయ్యారని ప్రచారం జరిగింది. అయితే, అటు టీడీపీలో చేరే పరిస్థితి లేదు.. వైసీపీలో కొనసాగడం కష్టంగా ఉంది.. జనసేన, బీజేపీలో లోకల్‌గా అంత ఇమేజ్ లేదు.. దీంతో ఏం చేయాలో అర్థంకాక.. తానుసైతం రాజకీయ వ్యూహాలకు పదును పెట్టినట్టు తెలుస్తోంది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో రోజాకు వైసీపీ టికెట్ రావడం కష్టమే అంటున్నారు. ఒకవేళ టికెట్ వచ్చినా.. చుట్టూ పొంచిఉన్న రెబెల్స్‌తో ఓటమి ఖాయం. అందుకే, నగరి నియోజకవర్గంలో అధికంగా ఉండే తమిళుల ఓట్లు గంపగుత్తగా కొట్టేసేందుకు.. తనదైన స్టైల్‌లో రాజకీయం నెరిపారని అంటున్నారు. అందులో భాగంగానే సీఎం స్టాలిన్‌తో భేటీ అయి.. తమిళులు సమస్యలపై ప్రస్తావన తీసుకొచ్చారని చెబుతున్నారు. ఏపీలోని తమిళ విద్యార్థులకు అమ్మ ఒడి అమలు కావడం లేదు. ఆ విషయంపై ఎమ్మెల్యే రోజాపై స్థానిక తమిళులు గుర్రుగా ఉన్నారు. మరి, అమ్మ ఒడి కావాలని జగనన్నను అడగాలి కానీ.. తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కలిసి.. విద్యార్థులకు తమిళనాడు తరహాలో వెయ్యి రూపాయల సాయం ఇవ్వమని కోరడం కామెడీగా ఉందంటున్నారు. అలాగే తమిళనాడులో జనరల్ హాస్పిటల్స్ లో తమిళనాడు పౌరులకు ఉన్న సౌకర్యాలు అన్నింటిని.. ఏపీలోని తమిళులకు కల్పించాలని కోరారు. అన్నీ స్టాలినే చేస్తే.. మరి, జగనన్న ఏం చేస్తారని ప్రశ్నిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ లోటుపాట్లను కప్పిపుచ్చుతూ.. తమిళనాడు సీఎం స్టాలిన్‌ను శరణు కోరడం రోజా రాజకీయం మినహా మరోటి కాదని విమర్శిస్తున్నారు. తన నియోజకవర్గ సమస్యలపై నేరుగా జగనన్న దగ్గరికి వెళ్లకుండా.. పక్క రాష్ట్రం ముఖ్యమంత్రిని కలిసి మెమోరాండం ఇచ్చి.. పరోక్షంగా సీఎం జగన్‌పై ఒత్తిడి పెంచాలనేది రోజా వ్యూహంగా కనిపిస్తోంది. పెద్దిరెడ్డిని మెప్పించడం కోసం.. నగరిలో తన వ్యతిరేక వర్గాన్ని పెంచి పోషిస్తున్న జగన్‌రెడ్డికి స్వీట్ వార్నింగ్ ఇవ్వడం కోసమే ఇలా తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కలిసి.. ఏపీ తమిళుల సమస్యలను ప్రస్తావించారని అంటున్నారు. పిల్లిని గదిలో బంధించి భయపెడితే అది తిరగబడినట్టే.. రోజాను నగరిలో కట్టడి చేస్తున్న వైసీపీ పెద్దలపై రోజమ్మ ఇలా తిరుగుబాటు బావుటా ఎగరేశారని ప్రచారం జరుగుతోంది

# గుంటూరు జిల్లాల్లో పెరిగిన భూ గర్భజలాలు

గుంటూరు, ఫిబ్రవరి 9, జిల్లాలో పాతాళ గంగ పైపైకి ఎగబాకుతోంది. చుక్క నీరు కూడా లేక ఎండిన పోయిన బోర్లు నిండైన నీటి ధారతో ఉప్పొంగుతున్నాయి. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు పడడం, కృష్ణానదికి వరుసగా వరదలు రావడంతో జిల్లాలోని నాలుగు డివిజన్లలోనూ భూగర్భ నీటిమట్టాలు గణనీయంగా పెరిగాయి. కరువుసీమ పల్నాడులోనూ జలసిరులు ఉబికివస్తున్నాయి. ఫలితంగా సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది.జిల్లాలో గత ఏడాది మే నెలతో పోలిస్తే 2.89 మిాటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి. గత మే నెలలో జిల్లాలో సరాసరి భూగర్భ నీటిమట్టం 8.07 మిాటర్లుగా నమోదైంది. ప్రస్తుతం 5.18 మిాటర్లకు భూగర్భ జలాలు ఎగబాకాయి. ప్రస్తుతం న్యూజెండ్ల మండలం చింతలచెరువు గ్రామంలో 0.31 మిాటర్ల లోతులోనే భూగర్భ జలాలు లభ్యమవుతున్నాయి. గురజాల డివిజన్‌లోని వెల్దుర్తి గ్రామంలో 46.24 మిాటర్ల లోతుకు నీటిమట్టం పడిపోయింది. జిల్లాలో 57 మండలాలు ఉండగా, 34 మండలాల్లో 0 నుంచి 3 మిాటర్లలోపు, 18 మండలాల్లో 3 నుంచి 8మిాటర్లలోపు, రెండు మండలాల్లో 8 నుంచి 15 మిాటర్లలోపు, మూడు మండలాల్లో 15 మిాటర్ల కన్నా ఎక్కువ లోతులో నీరు అందుబాటులో ఉంది. నీటికి కటకటలాడే బొల్లాపల్లి, వెల్దుర్తి మండలాల్లోనూ భూగర్భ జలాలు బాగా వృద్ధి చెందడం విశేషం. ఈ మండలాల్లో ఏప్రిల్ వరకు బోర్లలో నీరు వచ్చే అవకాశం పుష్కలంగా ఉండటంతో రైతులు పంటల సాగు చేపట్టారు. కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో మాత్రం ఒక మిాటరు లోతులోపే భూగర్భజలాలు లభ్యమవుతుండడం గమనార్హం. గురజాల మండలం చర్లగుడిపాడులో ఓ వ్యవసాయ బోరు నుంచి మోటారు పెట్టకముందే నీరు బయటకు వస్తున్న దృశ్యం (ఫైల్) గతేడాది జూన్ నుంచి ఇప్పటివరకు సగటు సాధారణ వర్షపాతం 746.08 మిల్లీమిాటర్లుగా నమోదుకాగా, 820.31 మిల్లీమిాటర్ల వాన కురిసింది. అంటే 9.94 శాతం అధిక సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గురజాల డివిజన్‌లో 21.33 శాతం అధిక వర్షపాతం నమోదైంది. వర్షాల వల్ల 333.57 టీఎంసీల నీరు జిల్లా భూమిపైకి చేరగా, అందులో 30.02 టీఎంసీల నీరు భూమిలోకి ఇంకింది. ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్లే భూగర్భ జలాలు గణనీయంగా పెరిగినట్టు అధికారులు చెబుతున్నారు. ఇంకుడు గుంతలు, చెరువుల పూడిక తీత పనులు అధికమొత్తంలో చేపట్టడం సత్ఫలితాలనిస్తోందని పేర్కొంటున్నారు. ప్రజలు మరింత చైతన్యంతో వ్యవహరించి ఇంకుడు గుంతలు ఎక్కువగా తవ్వితే.. ఇంకా మంచి ఫలితాలు వస్తాయని, జిల్లాలో నీటికి కొదవ ఉండదని అధికారులు సూచిస్తున్నారు. గతంలో వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. తాగడానికి గుక్కెడు మంచినీరు దొరకని పరిస్థితి ఉండేది. ప్రస్తుతం సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా భూగర్భ జలాలు తాగు, సాగునీటి సమస్య తీరింది. బోరు నుంచి ప్రస్తుతం సమృద్ధిగా నీరువస్తోంది. ఐదెకరాల్లో మిరప, శనగ పంట సాగుచేశా. ఇప్పుడు సంతోషంగా పంటలు పండించుకుంటున్నాం.

# విభజనలో కాంగ్రెస్ తో పాటు బీజేపీ దోషే- ఉండవల్లి

రాజమండ్రి, ఫిబ్రవరి 9, ఆంధ్రప్రదేశ్ విభజన తీరుపై పార్లమెంటులో ప్రధాని మోడీ వ్యాఖ్యలపై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ స్పందించారు. అసెంబ్లీ తీర్మానం లేకుండా విభజన కుదరదని అనాడే అద్వానీ స్పష్టంగా చేశారన్నారు. ఎనిమిదేళ్లు గడుస్తున్నా రాష్ట్రానికి రావల్సిన నిధులను రాబట్టడంలో వైసీపీ, టీడీపీ విఫలమయ్యాయని దుయ్యబట్టారు. లోక్ సభలో మరోసారి చర్చ జరిగితేనే ఏపీకి సరియైన న్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పటికే అప్పుల్లో కూరుక్కుపోయిందని, వాటిపై తాను మాట్లాడనని.. రాబోయే రోజుల్లో భయంకరమైన గడ్డు రోజులు ఉంటాయన్నారు. జగన్ ప్రభుత్వం దగ్గర ఏదైనా సీక్రెట్‌గా ఏదైనా ఉంటే చెప్పాలన్నారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థంకావడం లేదని. ఈ ఉద్యోగుల జీతాలపై సర్కార్ సత్వరమే నిర్ణయం తీసుకోవాలన్న ఉండవల్లి.. అశుతోష్ మిశ్రా కమిటీ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టలేదన్నారు.. కమిటీ రిపోర్ట్ లేకుండా అయిపోయిందనడం విడ్డారంగా ఉందన్నారు.చంద్రబాబు ప్రభుత్వం వల్లే రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చెప్పడం వల్లే జగన్ అధికారంలోకి వచ్చారని.. ఎంపీలు గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తానని జగన్ చెప్పిన మాటల్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా పార్లమెంటు సాక్షిగా ఏపీ ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయాలని ఉండవల్లి సూచించారు. పోలవరం ఇచ్చిన బిల్లులు ఆపేస్తున్నారని.. చంద్రబాబు అలా తీసుకుని తప్పు చేశారు.. జగన్ తిరిగి ప్రాజెక్టును కేంద్రానికి అప్పజెప్పాలన్నారు. కొంత సమయం పెట్టి పార్లమెంట్‌లో చర్చ పెట్టాలని.. పోలవరం కట్టాల్సిన బాధ్యత జగన్‌కు ఎందుకు.. బాధ్యత కేంద్రానిదే అన్నారు.ఏపీకి అన్యాయం జరుగుతుంటే అడగటం లేదని అరుణ్ కుమార్ ప్రశ్నించారు. అన్యాయం జరిగిందని.. అన్యాయం చేసిన వ్యక్తే అడగుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర విభజన హామీలను కూడా ఎందుకు అడగటం లేదని.. ఎనిమిదేళ్లు అయ్యింది.. వైసీపీ, టీడీపీవాళ్లు పార్లమెంట్‌లో నోటీసులు ఇవ్వాలన్నారు.

# వామపక్షాల దీక్ష

నూజివీడుకృష్ణాజిల్లా నూజివీడు పట్టణంలోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో జేఏసీ ఆధ్వర్యంలో వామపక్షాల నేతల ఆధ్వర్యంలో నిరసన దీక్ష జరిగింది. భావితరాల భవిష్యత్ కోసం, అభివృద్ధి కోసం పోరాటమే శరణ్యం అని నూజివీడు జేఏసీ మరియు వామపక్ష నేతలు అంటున్నారు. వద్దు వద్దు నూజివీడును ఏలూరు జిల్లాలో,కావాలి కావాలి విజయవాడ జిల్లాలో నూజివీడు అని నినాదాలు చేసారు. డాక్టర్ ఎం ఆర్ అప్పారావు జిల్లాగా నూజివీడుని ప్రత్యేక జిల్లా చేయాలని అన్నారు. 38జగిత్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

# ప్రేమోన్మాది వేధింపులతో యువతి ఆత్మహత్య

గుంటూరు ఏపీలో మరో ప్రేమోన్మాద ఘటన జరిగింది. శావల్యాపురం మండలం శానంపూడికి చెందిన శ్రావణి (18) ఆత్మహత్య చేసుకుంది. శానంపూడి గ్రామానికి చెందిన పులుకురి వెంకటాచారి మల్లేశ్వరి దంపతుల రెండవ కుమార్తె శ్రావణి. అదే గ్రామానికి చెందిన ప్రేమోన్మాది చెన్నం శెట్టి నాగేంద్ర బాబు వేధింపులు తాళలేక ఈ నెల 2వ తేదీ బుధవారం ఎలుకల మందు తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు వినుకొండ పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్ కు తరలించగా 7 రోజుల పాటు చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. విశ్వబ్రాహ్మణల మైన మేము గ్రామంలో ఒక్క ఇల్లు కావడంతో తన కుమార్తెను వేధించారని మృతురాలి తల్లిదండ్రులు రోదించారు. ప్రేమోన్మాది నాగేంద్ర బాబు నుండి తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రకాశం జిల్లా అద్దంకి మండలం వెంపరాల గ్రామంలో అమ్మమ్మ వాళ్ళ ఇంటికి రెండు నెలల క్రితం పంపించడం జరిగింది. ఆ సమయంలో ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రేమోన్మాది నాగేంద్రబాబు అతని తాతయ్య పత్తి శ్రీను, బావమరిది అనిల్ కలిసి వెంపరాల గ్రామం వెళ్లి శ్రావణి బలవంతంగా తీసుకొచ్చే ప్రయత్నం చేయగా గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది. కుటుంబం పరువు తీయ వద్దు, పెళ్లి కావాల్సిన అమ్మాయికి అన్యాయం చేయవద్దని కాళ్లావేళ్లా పడి బ్రతిమిలాడిన శ్రావణిని వదలేదు. విషయం తెలుసుకున్న తండ్రి వెంకటాచారి వెంపరాల వెళ్లి కుమార్తె శ్రావణి నిశావణం పూడి తీసుకురాగా సమాచారం తెలుసుకున్న ప్రేమోన్మాది నాగేంద్రబాబు శ్రావణి ఇంటికి వెళ్లి తండ్రి వెంకటాచారి పై దాడి చేసాడు. తండ్రిని తమ్ముణ్ణి చంపేస్తామని బెదిరించడంతో భయాందోళనకు గురైన శ్రావణి మనోవేదనతో ఎలుకల మందు తీసుకొని ఆత్మ హత్యకు గురైనట్లు బాధిత తల్లిదండ్రులు తెలిపారు.

# కరీంనగర్ లో నిరసన ర్యాలీ

కరీంనగర్ రాజ్యసభలో ప్రధాని మోడీ వ్యాఖ్యలకు నిరసనగా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కరీంనగర్లో నల్లబ్యాడ్జీలతో రాంనగర్ మార్కెట్ నుంచి తెలంగాణ చౌక్ వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. తెలంగాణ చౌక్ లో మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. మంత్రి గంగుల మాట్లాడుతూ బిజేపీ చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకమా...? ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ విభజన జరిగింది. అంబెద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మోడీ అవమానించారు. తెలంగాణ ఎంపీ లు , బీజేపీ నాయకులు మోడీ వాక్యాలను ఖండిస్తారా..? సమర్థిస్తారా...? దమ్ము ధైర్యం ఉంటే మీరు నిజంగా తెలంగాణ బిడ్డలైతే మీ పదవులకు రాజీనామా చేయాలి. 70 ఏళ్ల తెలంగాణ ఉద్యమం ,1000 మంది అమరుల త్యాగం మోడీకి కనిపించలేదా...? ప్రధాని మోడీగారు సంప్రదింపులు అనే మాట మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది. 2016 నోట్ల రద్దు నిర్ణయం 135 కోట్ల మంది భారతీయుల్ని సంప్రదించి తీసుకున్నారా. జీఎస్టీతో ఏటీఏంల వద్ద, బాంకుల వద్ద బారులు తీరి చనిపోయిన ప్రజలకు ఎవరు బాధ్యులని అన్నారు. మొన్నటికి మొన్న అనాలోచితంగా, సరైన ప్రణాళిక లేకుండా లాక్ డౌన్ నిర్ణయం 135 కోట్ల భారతీయుల్ని సంప్రదించి తీసుకున్నారా. రోడ్లపై వేలాది మంది నడిచి చనిపోలేదా... ఆ నెత్తుటి చారికలకు కారకులెవరు. చివరకు మీ సొంత నియోజకవర్గం వారణాసి కూలీలను ట్రైన్లలో పంపింది మా తెలంగాణ ప్రభుత్వం కాదా.. 2017లో జీఎస్టీ వద్దు మొర్రో అని మొత్తుకున్నా వినకుండా తీసుకురాలేదా. 70 ఏళ్ల తెలంగాణ ఉద్యమం మీకు కండ్లకు కనిపించడం లేదా. వేయి మందికి పైగా తెలంగాణ బిడ్డలు అమరులైంది కండ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

# విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

బద్వేలు తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. విఆర్ఎలకు 21 వేలు వేతనం ఇవ్వాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఇచ్చిన డిఏ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించాలని, డిఏతో కూడిన వేతనం ఇవ్వాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ విఆర్ఎలుగా నియమించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని, ప్రతి ఒక్క విఆర్ఎకు విఆర్వో ,వాచ్మెన్, అటేండర్ డ్రైవర్ పదోన్నతి కల్పిం చాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విఆర్ఎలకు వర్తింప చేయాలని, 65 సంవత్సరాలు దాటి చనిపోయిన విఆర్ఎల కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలని ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేలు మండలంలోని 10 గ్రామ పంచాయితీల విఆర్ఎలు పాల్గొన్నారు...

# రెయిన్బో చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు

పెద్దపల్లి ఫిబ్రవరి 09:విద్యార్థుల్లోని ప్రతిభను కళని వెలికి తీసేందుకు రెయిన్బో స్కూల్ చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలని మూడువిభాగాల్లో నిర్వహించారు. నర్సరీ నుండి 1వ తరగతి వరకు సబ్ జూనియర్స్ గా, 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు జూనియర్స్ గా, 6వ తరగతి నుండి 9 వ తరగతిసినియర్స్ గా ఈ పోటీలు నిర్వహిచారు. ఈ పోటీలలో వివిధ విద్యార్థులు సందేశాత్మకంగా, అందంగా వేసిన డ్రాయింగ్స్ అతిథిలను ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ పి.ఎస్. అమరేందర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా రామగుండం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తానిపర్తి గోపాల్ రావు, డాక్టర్ సురేంద్ర నెహ్రూ, డాక్టర్ ఎం.నాగిరెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మళ్లీ శివార్పణ మేనా? శివ శివ.?



శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వరాలయం లోపల రాతి బండల మధ్య పగుళ్లు ఏర్పడకుండా వాటి పటిష్టత పెంపునకు సీసాన్ని వాడుతుం టారు. ఈ పనులు ఒక్కసారి చేస్తే సుమారు మూడేళ్లు చేయాల్సిన అవసరం ఉండదు. 2017లో మహాకుంబాబి షేకూ సందర్భంగా పనులు చేపట్టారు. ఆలయ ఆవరణలో పలు చోట్ల సీసం ఊడిపోవడంతో గతేడాది అక్టోబరులో సుమారు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టారు. నెల రోజులకే వేసిన సీసమంతా ఊడి రాళ్ల మధ్య పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ నెల 24 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో తాజాగా మళ్లీ సీసం ఏర్పాటు పనులు చేపడుతున్నారు. ఈ సారైనా పటిష్ఠంగా పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

# మోడీ ఇప్పటికైనా న్యాయం చేస్తారా

విజయవాడ, ఫిబ్రవరి 9, ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగిందని మీరు చెప్పిన మాట వాస్తవమే. హడావిడిగా చేసిన వల్ల ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలూ నష్టపోయాయి. అయితే పాపం మొత్తాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పైకి నెట్టేసే ప్రయత్నం చేశారు. ఆరోజు ప్రతిపక్షంగా ఉన్న బీజేపీ సహకారంతోనే రాష్ట్ర విభజన జరిగిందన్న సంగతి అందరికీ తెలిసిందే. అయినా మోదీ ప్రత్యేక హోదా అంశాన్ని మరుగున పర్చడానికి కాంగ్రెస్ ను వాడుకున్నారు.కాంగ్రెస్ చేసింది తప్పే. విభజన జరిగి ఏడేళ్లు దాటుతుంది. 2014 ఎన్నికలకు ముందు తల్లీ, బిడ్డను వేరు చేసిందని వాపోయిన మోదీ అధికారంలోకి రాగానే రెండు రాష్ట్రాలకు చేసిందేమీ లేదు. పూర్తి స్థాయి మెజారిటీ రావడంతో ఏపీ, తెలంగాణను పట్టించుకోలేదు. ఏడేళ్ల నుంచి నిధుల కేటాయింపులో ఏపీకి, తెలంగాణకు ప్రత్యేకంగా కేటాయించింది లేదు. ఇక విభజన హామీలను కూడా పూర్తిగా పక్కన పెట్టేశారు.ఏపీకి ప్రత్యేక హోదా అవసరం. విభజన జరిగిన తర్వాత పూర్తిగా నష్టపోయిన రాష్ట్రం ఏపీ మాత్రమే. రాజధానిని కోల్పోయి పారిశ్రామికంగా వెనకబడి ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉండగా ప్రత్యేక హోదాను పూర్తిగా పక్కన పెట్టేశారు. నీతి ఆయోగ్ పేరిట హోదా ఇక కష్టసాధ్యమని తేల్చేశారు. దక్షిణాది రాష్ట్రం కావడంతోనే ఈ వివక్ష పాటించారని ఎవరికైనా అర్థమవుతుంది. రెండోసారి పూర్తి స్థాయి మెజారిటీ రావడంతో మోదీని ఏమీ చేయలేక, అనలేక ఏపీలోని రాజకీయ పార్టీల అధినేతలు మౌనంగా ఉంటున్నారు.కాంగ్రెస్ చేసింది తప్పే. దాని ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ఆ పార్టీ అనుభవిస్తుంది. నాడు కేంద్రంలో అధికారంలోకి రావడానికి కారణమైన ఏపీ కాంగ్రెస్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. మరో రెండు దశాబ్దాలు కాంగ్రెస్ ఏపీలో కనపడే అవకాశాలు లేవు. చచ్చి పోయిన కాంగ్రెస్ ను చంపి ఇంకా ఏంసాధిస్తారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అలాగే బీజేపీ కూడా. ఏడేళ్ల నుంచి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి వాటిని ప్రయవేటీకరిం చడంపై ఏపీ ప్రజల కడుపు మండిపోతుంది. కాంగ్రెస్ పై నెపం నెట్టేముందు తాము ఏం చేశామో మోదీ గుర్తు చేసుకోవడం మంచిది.కాంగ్రెస్‌విభజనచేసిఎంత పాపం చేసిందో? అదే పాపాన్ని బీజేపీ మూటగట్టు కుందనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

# ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

దేవరకొండ నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో టిఆర్ఎస్ నాయకులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేని ప్రధానమంత్రి అనుచిత వాక్యాలు చేయడం విడ్డురమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. మరో సారి తెలంగాణపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ప్రజలు మోదీని తరిమి కొట్టడం ఖాయమని హెచ్చరించారు

# డీఎల్ దారెటు... ?

కడప, ఫిబ్రవరి 9, మూడేళ్లు మౌనంగా ఉన్న నేత ఒక్కసారి పెదవి విప్పడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఆయన త్వరలోనే టీడీపీ లో చేరతారని భావించారు. కానీ టీడీపీ నుంచి కూడా ఆయనకు డోర్లు ఓపెన్ కాలేదని సమాచారం. ఆయనే రాయలసీమలో సీనియర్ నేత డీఎల్ రవీంద్రారెడ్డి. ఆయన మూడు నెలల క్రితం వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తాను వచ్చే ఎన్నికల్లో మైదుకూరు నుంచి పోటీ చేస్తానని కూడా చెప్పారు. వైసీపీ మైదుకూరులో గెలుస్తుందా? అని సవాల్ విసిరారు కూడా.కానీ ఈ సవాళ్లు విసిరి దాదాపు మూడు నెలలు కావస్తుంది. డీఎల్ రవీంద్రారెడ్డి మాత్రం మరోసారి మౌనాన్ని ఆశ్రయించారు. రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై కూడా ఆయన స్పందించడం లేదు. దీనికి కారణం ఆయన కు దారి కన్పించకపోవడమే. వైసీపీ నుంచి బయటకు వచ్చిన తాను టీడీపీలో చేరాలని భావించారు. టీడీపీలో చేరినా తనకు మైదుకూరు టిక్కెట్ ఇస్తేనే చేరాలన్న షరతు విధించాలని అనుకున్నారు.ఈ మేరకు డీఎల్ రవీంద్రారెడ్డి పార్టీ అధినేత చంద్రబాబు వద్దకు సమాచారం పంపినట్లు తెలిసింది. తాను పార్టీలో చేరితే కేవలం మైదుకూరు మాత్రమే కాకుండా కడప జిల్లా వ్యాప్తంగా పార్టీ పరిస్థితి మెరుగుపడుతుందని కూడా చెప్పారట. అయితే కడప జల్లా టీడీపీ నేతలే డీఎల్ రవీంద్రారెడ్డి రాకను అడ్డుకుంటున్నట్లు తెలిసింది. ముఖ్యంగా మైదుకూరులో ప్రస్తుతం పార్టీ ఇన్ ఛార్జిగా ఉన్న పుట్టా సుధాకర్ యాదవ్ ఈసారి టిక్కెట్ తనదేనన్న ధీమాగా ఉన్నారు. మూడేళ్ల నుంచి ఆయన సొంత డబ్బులు ఖర్చు చేసి పార్టీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. దీంతో



టీడీపీ అధినాయకత్వం నుంచి డీఎల్ రవీంద్రారెడ్డికి సానుకూలమైన కబురు అందలేదట. ముందు పార్టీలో చేరారని, టిక్కెట్ విషయం తర్వాత ఆలోచిస్తామని చెప్పడంతో డీఎల్ సైలెంట్ అయ్యారని చెబుతున్నారు. తన సన్నిహితులతో మంతనాలు జరిపిన డీఎల్ రవీంద్రారెడ్డి టీడీపీలో చేరాలని డిసైడ్ అయ్యారు. కానీ అక్కడి నుంచి సరైన రెస్పాన్స్ రాకపోవడంతో ఆయన మరోసారి మౌనాన్ని ఆశ్రయించారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై కూడా ఆయన స్పందించలేదు. డీఎల్ కు ఇక మరో దారి కన్పించడంలేదట.

# సిఎం జగన్ వ్యాఖ్యలనకు ఖండించిన సీపీఎం మధు

విశాఖపట్నం కమ్యూనిస్టులు తెలుగుదేశం పార్టీ వైపు ప్రయాణం చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్ అన్న మాటలను సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మధు ఖండించారు. వాస్తవానికి సీఎం జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ వైపు ప్రయాణం చేస్తున్నా రని అన్నారు. జగదంబ వద్ద పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కారని తెలిపారు. అంగన్వాడి, ఆశా వర్కర్లకు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక గత టీడీపీ ప్రభుత్వం వలే ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అనుసరిస్తున్న రాజకీయ విధానం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా మార్చుకోవాలని హితవు పలికారు. వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న లోపాలను ఇప్పటికైనా తెలుసుకుని అందరికీ సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మీడియాను, కమ్యూనిస్టులను, ఆశా వర్కర్ లను బెదిరించడం మానుకోవాలని సూచించారు. వాస్తవాలని వక్రీకరించి ప్రచారం చేయడం వలన ఈ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందని అన్నారు.

# వివాదమౌతున్న ఎస్పీ వ్యవహారం

నెల్లూరు, ఫిబ్రవరి 9 మహిళా పోలీసులకు పురుష టైలర్స్ కొలతలు తీసిన ఘటన ఏపీలో తీవ్ర కాంట్రవర్సీ క్రియేట్ చేసింది. ఆ ఫోటోలు, వీడియోలు వైరల్‌గా మారడంతో.. అప్పటికప్పుడు మగ దర్జీల ప్లేస్‌లో లేడీస్ టైలర్స్‌ను తీసుకొచ్చి పనిపూర్తి చేశారు. అయితే, ఈ ఎపిసోడ్‌లో నెల్లూరు జిల్లా పోలీసులు వ్యవహరించిన తీరు మరంతి కలకలం రేపుతోంది. మహిళా పోలీసుల కొలతలు తీస్తున్న ఫోటోలు తీసిన వ్యక్తిపై కేసు పెట్టడంతో మరో వివాదం చెలరేగింది. నిషిద్ధ ప్రాంతంలోకి చొరబడి.. అనుమతి లేకుండా ఫోటోలు తీశారంటూ కొందరిపై కేసు నమోదు చేశారు నెల్లూరు పోలీసులు. మగ దర్జీలతో ఆడ పోలీసుల కొలతలు తీయిస్తే తప్పులేదుగానీ.. ఆ తప్పును తప్పుగా చూపించే ప్రయత్నం చేసిన వారిపై కేసులు పెట్టడం దుమారం రేపుతోంది. జిల్లా ఎస్పీ విజయారావు ఆదేశాల మేరకే ఇలా కేసు పెట్టారని అంటున్నారు. ఆ తర్వాత ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. ఘటనలో తమ తప్పిదం ఏమీ లేదన్నట్టు కవర్ చేసుకునే ప్రయత్నం చేశారు. నెల్లూరు ఎస్పీ విజయారావు వ్యవహారశైలిపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గతంలోనూ విజయారావు అమరావతిలోనూ ఇలాంటి బెదిరింపు కేసులతో భయాందోళనలకు గురి చేశారంటూ గుర్తు చేస్తున్నారు. రెండేళ్ల కిందట రాజధాని ప్రాంతమైన మందడం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గదుల్ని పోలీసుల బసకు కేటాయించటంతో.. విధిలేని పరిస్థితుల్లో టీచర్లు విద్యార్థులకు ఆరుబయట పాఠాలు చెప్పాల్సి వచ్చింది. ఈ దృశ్యాల్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై 2020 జనవరి 23న గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. తాను దుస్తులు మార్చుకుంటుండగా.. మీడియా ప్రతినిధులు వీడియో తీశారంటూ శిక్షణలో ఉన్న మహిళా కానిస్టేబుల్‌తో తప్పుడు ఫిర్యాదు చేయించారని అన్నారు. ఐపీసీ 448, 354(సీ), 509 రెడ్‌విత్ 34, ఎస్సీ, ఎస్టీలపై దాడుల నిరోధక చట్టం తదితర సెక్షన్ల కింద.. మీడియా ప్రతినిధులపై స్ట్రాంగ్ కేసులు పెట్టారు పోలీసులు. అప్పుడు ఇదే విజయారావు గుంటూరు రూరల్ ఎస్పీగా ఉన్నారు. ఆయన ఆదేశాల మేరకే పోలీసులు అలా తప్పుడు కేసులు పెట్టారనే విమర్శలు వచ్చాయి. ఆ విషయం కోర్టుకు కూడా వెళ్లింది.మూడు రాజధానులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా రాజధాని గ్రామాల ప్రజల పోరాటాన్ని బాహ్య ప్రపంచానికి తెలియజేస్తున్నందున ఉన్నతాధికారుల ఆదేశాలతో తప్పుడు ఫిర్యాదుతో తమపై కేసు నమోదు చేశారని అప్పట్లో మీడియా ప్రతినిధులు కోర్టుకు తెలిపారు. స్పందించిన హైకోర్టు మీడియా ప్రతినిధులపై ఎస్సీ, ఎస్టీ దాడుల నిరోధక చట్టం కింద నమోదు చేసిన సెక్షన్లను తొలగించాలని ఆదేశించింది. ఫిర్యాదుదారు ఎస్సీ అనే విషయం మీడియా వారికి ఎలా తెలుస్తుందని పోలీసుల్ని ప్రశ్నించింది. ఆ తర్వాత కొన్నాళ్లకు విజయారావును రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ రైల్వే ఎస్పీగా బదిలీ చేసింది. గతేడాది జులైలో నెల్లూరు ఎస్పీగా ట్రాన్స్‌ఫర్ చేసింది. ఇప్పుడు ఆయన డైరెక్షన్‌లోనే గతంలో అమరావతిలో మీడియా వారిపై కేసులు పెట్టినట్టుగానే.. మహిళా పోలీసుల కొలతలను మగ దర్జీలు తీస్తుండగా ఫోటోలు తీశారంటూ కొందరిపై కేసు పెట్టడం మరోసారి వివాదాస్పదంగా మారింది. ఎస్పీ విజయారావుపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

# విద్యుత్ ఉద్యోగులు జీతాల సంగతేంటీ

విజయవాడ, ఫిబ్రవరి 9, రాష్ట్ర విద్యుత్ రంగం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. జెన్‌కో ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. డిస్కమ్‌ల నుంచి తమకు డబ్బులు రాకపోవడంతో ఉద్యోగులకు, పెన్షనర్లకు జనవరి వేతనాలు చెల్లించలేదని జెన్‌కో ఉన్నతాధికారులు చెబుతున్నారు. జీతాలు ఎప్పుడు పడతాయో కూడా చెప్పలేమని అంటున్నారు. డిసెంబరు పెన్షన్‌ను కూడా పెన్షనర్లకు జనవరి 12వ తేదీన జెన్‌కో చెల్లించింది. రోజువారీ విద్యుత్ అవసరాల కోసం పవర్ మార్కెట్‌లో కొనుగోలు చేసేందుకు కూడా డబ్బులు లేని ఆర్థిక ఇబ్బంది విద్యుత్ సంస్థల్లో నెలకొందని అధికారులు చెబుతున్నారు. దీంతో శుక్రవారం కూడా రాష్ట్రంలో విద్యుత్ కోతలు కొనసాగాయి. ప్రభుత్వం నుంచి డిస్కమ్‌లకు రావాల్సిన నిధులు రాకపోవడమే కాకుండా పాత బకాయిలు కూడా పేరుకుపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. నెలవారీ ఇవ్వాల్సిన నిధులను కూడా చెల్లించకపోవడం వల్ల డిస్కమ్‌లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని విద్యుత్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టిపిసి)కు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించలేదు. తమకు చెల్లించాల్సిన రూ.398 కోట్ల బకాయిలను చెల్లించాలని ఎన్‌టిపిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక, ఇంధన శాఖలకు రెండు నెలల నుంచి లేఖలు రాసుకుంటూ వచ్చింది. విద్యుత్ నిలిపివేస్తామని హెచ్చరించినా రాష్ట్ర ప్రభుత్వం నిధులు చెల్లించకపోవడంతో గురువారం నుంచి 2 వేల మెగావాట్ల సరఫరాను ఎన్‌టిపిసి నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ కారణంతో రాష్ట్రంలో గురువారం నుంచి మొదలైన కరెంట్ కోతలు శుక్రవారం కూడా కొనసాగాయి. అయితే శుక్రవారం నుంచి డిస్కమ్‌లు హిందూజా పవర్ స్టేషన్ నుంచి విద్యుత్ తీసుకున్నాయి. తక్కువ ధరకే హిందూజాలో విద్యుత్ వస్తున్నా.. బయట ఎందుకు కొనుగోలు చేశారంటూ సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై అక్షింతలు వేసిన సంగతి తెలిసిందే. సుప్రీం తీర్పుతో హిందూజా నుంచి 1000 మెగావాట్ల విద్యుత్‌ను యూనిట్ ధర రూ.3.82లకు కొనుగోలు చేస్తున్నాయి. దీంతో విద్యుత్ సరఫరా కొంత మెరుగుపడినా కోతలు మాత్రం కొనసాగాయి. వ్యవసాయ వినియోగదారులకు మాత్రం నాలుగు గంటలే విద్యుత్ అందింది.వ్యవసాయ, ఎస్‌సి, ఎస్‌టి, బిసిల వినియోగదారులతోపాటు మరికొన్ని రంగాలకు డిస్కమ్‌లు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాయి. దీనికి రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.1400 కోట్లు వరకు చెల్లించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే రెండు నెలల నుంచి ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. వినియోగదారుల నుంచి బిల్లుల రూపంలో వస్తున్న రూ.2 వేల కోట్లను డిస్కమ్‌లు నెట్‌వర్క్‌కు, మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలుకు, లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద ఇతర ఉత్పత్తిదారులకు చెల్లిస్తున్నాయి.విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో సాంకేతిక సమస్యలు శుక్రవారం కూడా కొనసాగాయి. విజయవాడలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్‌టిటిపిఎస్), నెల్లూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ (ఎస్‌డిఎస్‌టిపిఎస్) ప్లాంట్లలో నెలకొన్న సాంకేతిక లోపాలు వల్ల 1510 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. శుక్రవారం రాత్రికి గానీ, శనివారం ఉదయానికి గానీ ఎన్‌టిటిపిఎస్‌లోని 500, 210 మెగావాట్ల యూనిట్లు, ఎస్‌డిఎస్‌టిపిఎస్‌లోని 800 మెగావాట్ల యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమవుతుందని జెన్‌కో అధికారులు చెబుతున్నారు. మరోవైపు ప్లాంట్లలో బొగ్గు కొరత కూడా నెలకొంది. బొగ్గు ప్లాంట్లలో కనీసం 15 రోజులకు సరిపడా బొగ్గు నిబంధనల ప్రకారం ఉండాలి. కానీ ఎన్‌టిటిపిఎస్, ఎస్‌డిఎస్‌టిపిఎస్, ఆర్‌టిపిఎస్ ప్లాంట్లలో కేవలం 3 రోజులకు సరిపడా నిల్వలు మాత్రమే ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.


# శాప్ జీవోను ఖండించిన జనసేన

విజయవాడ ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ద్వారా ఆటల్లో పాల్గొనాలంటే క్రీడాకారులు డబ్బులు కట్టి ఆడాలనే ప్రతిపాదనలతో శాప్ జీవో విడుదల చేయడాన్ని జనసేన పార్టీ ఒక శాఖలో తీవ్రంగా ఖండించింది. క్రీడాకారులకు కనీస వసతులు కల్పించకుండా క్రీడా శాఖ అధికారులు క్రీడాకారుల నుంచి డబ్బులు వసూలు చేయడం సమంజసం కాదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం... ఫిజికల్ ఎడ్యుకేషన్ విషయంలో క్రీడాకారులను తీవ్ర నిరాశకు గురి చేస్తోందని దుయ్యబట్టారు. క్రీడాకారులు నుంచి డబ్బులు వసూలు చేసే జీవోను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని జనసేన హెచ్చరించింది.

# ప్రధాని వ్యాఖ్యలు బాధాకరం

ఎమ్మెల్యే భాస్కర్ రావు మిర్యాలగూడ ప్రధాన మంత్రి హోదాలో ఉండి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై చేసిన వ్యాఖ్యలు విచారకరమని ఎమ్మెల్యే భాస్కరరావు అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో టీఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్టీసి డిపో ఎదుట ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు పట్ల రాజ్యసభలో ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రధాని వ్యాఖ్యలు యావత్ తెలంగాణను కించపరిచేలా ఉన్నాయని తెలిపారు. విభజన హామీలను నెరవేర్చాల్సింది పోయి,తెలంగా ణను కించపరిచేలా మాట్లాడటం సరికాదని అన్నారు.

# కామ్రేడ్లపై జగన్ సీరియస్...



విజయవాడ, ఫిబ్రవరి 9, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ కు గ్రౌండ్ లెవెల్లో జరుగుతున్న రియాలిటీ తెలిసినట్లుంది. మూడేళ్ల తర్వాత జగన్ బరస్ట్ అయ్యారు. అదీ సమస్యల కోసం పేదల పక్షాన నిలిచే కమ్యునిస్టుల పైన. ఇది నిజంగా ఎవరూ ఊహించనిదే. కమ్యునిస్టు నేతలు నిబద్ధతతో ఉంటారు. వారు పేదల పక్షాన పోరాడతారు. కానీ ఆంధ్రప్రదేశ్ లో విభజన తర్వాత కమ్యునిస్టులు ఎర్రజెండాలను ఇతర అజెండాలకు ఉపయోగిస్తున్నారన్న మాట వాస్తవం. కామ్రేడ్లు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నది కూడా వాస్తవమే.గతంలో కమ్యునిస్టులు ప్రజల అజెండాతో పనిచేసేవారు. కానీ ఇప్పుడు కమ్యునిస్టు నేతలు వారి సొంత అజెండాతో పనిచేస్తున్నారు. ఉద్యోగుల సమ్మె విషయాన్ని తీసుకుంటే సమ్మెను విరమింప చేసే దిశగా ప్రభుత్వాన్ని పదే పదే కోరింది వారే. సమ్మె విరమణ జరిగిన తర్వాత వారి అనుబంధ సంఘాల చేత ఉద్యమానికి ఉసిగొల్పుతున్నదీ వాస్తవమే. ఉపాధ్యాయులకు ఏం నష్టం జరిగిందని ఇప్పుడు ఉద్యమానికి రెడీ అయ్యారు. హెచ్‌ఆర్‌ఏ తెలంగాణ కంటే ఒక శాతం మాత్రమే తక్కువగా ఉంది. తెలంగాణలో 11 శాతం ఉంటే ఏపీ ప్రభుత్వం పది శాతం ఇచ్చింది.అసలు టీచర్లు వారు ఉద్యోగం చేస్తున్న గ్రామాల్లో ఉంటున్నారా? అంటే లేదు. పట్టణాల్లోనే నివాసం ఉంటూ స్కూళ్లకు వచ్చి పోతున్నారు. ఇవన్నీ ప్రశ్నిస్తే తప్పుపడతారు. కానీ హెచ్‌ఆర్‌ఏ శ్లాబ్ పెంచాలట. ఫిట్ మెంట్ 30 శాతం కావాలట. ఒక్కో టీచర్ లక్షకు పైగా జీతం డ్రా చేసే వారున్నారు. కానీ వారికి ఈ జీతాలు సరిపోవడం లేదని రోడ్డుపైకి వస్తున్నారట. దీని వెనక కమ్యునిస్టుల ప్రోద్బలం ఉందన్న జగన్ మాటలు యదార్థమే. కష్టకాలంలోనూ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చినా ఏదో ఒక ఇబ్బందులు సృష్టించడంతోనే జగన్ కమ్యునిస్టులపై ఫైర్ అయ్యారు.పేదల పక్షాన నిలవాల్సిన కమ్యునిస్టులు ఇప్పుడు పెత్తందార్లకు తొత్తుగా మారిపోయారు. ముఖ్యంగా సీపీఐ ఒక అడుగు ముందుకేసింది. ఎర్రజెండాలను తాకట్టు పెట్టేశారు. వారికి కావాల్సింది అధికారమా? కాదు అది దక్కదు. మరి వీరి అజెండా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమేనన్న లక్ష్యం కనపడుతుంది. ఇటీవల ఒక సీనియర్ కమ్యునిస్టు నేత ఒక ఛానెల్ లో కూర్చుని జగన్ ను వ్యక్తిగతంగా దూషించడం కూడా ఈ కోపానికి కారణమని చెప్పవచ్చు. నిజమే.. కమ్యునిస్టులకు ప్రస్తుతం ఒక అజెండా లేదు. వారి జెండాను మాత్రం పసుపు పార్టీకి తాకట్టు పెట్టారని జగన్ అన్న మాటలు అక్షర సత్యాలనే చెప్పాలి. కమ్యునిస్టులు ఇప్పటికైనా ప్రజాభిప్రాయం నడచుకోకుంటే ఉన్న కాస్త విలువ కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. కమ్యునిస్టులు ఇప్పటికే తమ ప్రాభవం కోల్పోయారు. వారి గురించి భవిష్యత్ లో చరిత్రలో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడక మానదు.

# ఈవో కార్యాలయం నుంచి కిందపడిన కోడె

వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడఆల యంలో అధికారుల నిర్లక్ష్యం మరోసా బయటపడింది. రాజన్న ఆలయంలో కోడెల పట్ల అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షం ఇఇ. ఆలయ ఈ.ఓ కార్యాలయం భవనం నుండి ఒక కోడె కింద పడింది. అదృష్టవశాత్తూ కింద పందిళ్లు ఉండడంతో పందిరి పైన ఆగింది. వెంటనే ఎస్పీఎఫ్ సిబ్బంది దానిని జాగ్రత్తగా కిందకు దించారు. అసలు ఈ కోడె ఈఓ కార్యాలయం ఆఫీస్ పైకి ఎలా వెళ్ళింది అనే దానిపై అధికారుల దర్యాప్తు చేస్తున్నారు.

# బాలిక మృతదేహం కలకలం

కంచికచర్ల కృష్ణాజిల్లా కంచికచర్లమండలం కీసర గ్రామం జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఇన్వెంటర్స్ కెమికల్ ఫ్యాక్టరీ వెనుక భాగాన సుబాబుల్ తోటలో గుర్తుతెలియని బాలిక మృతదేహాన్ని స్థానికులు కనుగొని కంచికచర్ల పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పీ నాగేశ్వర్ రెడ్డి, సిఐ నాగేంద్రకుమార్, ఎస్ఐ లక్ష్మి, బాలిక మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బదినేహల్ గ్రామంలో రూపురేఖలు మారాయి



కౌతాళం ఫిబ్రవరి 9, ( విభారె) మండల పరిధిలో బదినేహల్ గ్రామంలో రూపురేఖలు మారాయి అస్తవ్యస్తంగా ఉన్న చెత్త చెదారం తో కూడిన డ్రైనేజీ వ్యవస్థలు పరిశుభ్రతకు తావిచ్చింది. ఎక్కడ చూసిన అక్కడ డ్రైనేజీ లేక

## అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థలు మరమ్మతులు

## తొలగిన చెత్త చెదారం, కంపు

అపరిశుభ్రత కనబడేది బదినేహల్ గ్రామ నాయకులు వైసీపీ నాయకులు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ దగ్గరుండి డ్రైనేజీ వ్యవస్థ పనులు వాటి మరమ్మతులు చేయించారు. తొలగిన చెత్త పరిశుభ్రతకు , డ్రైనేజీ వ్యవస్థ అనేక ఇబ్బందులు ప్రజలు కాలనీలో అంటు రోగాలకు నిలయం ఉ ఒడేది గత కొద్ది రోజుల నుంచి డ్రైనేజీ వ్యవస్థను రూపురేఖలు మారాయి. వైసిపి నాయకులు నాగేష్ రెడ్డి స్థానిక నివాసంలో మాట్లాడుతూ గ్రామాన్ని రూపురేఖలు మారుస్తానని డ్రైనేజీ వ్యవస్థను కాలువలు, ఎక్కడ ఆపరిశుభ్రతకు లోనవ్వకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటమని సూచించారు. ప్రజలు వారి వారి ఆవరణలో పరిశుభ్రత తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు సహకరించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఇంతకుముందు ఆర్టిసి బస్టాండ్,మరియు కాలనీల్లో విద్యుత్ దీపాలు అమర్చమని తెలియజేశారు. గత 20 సంవత్సరాలుగా డ్రైనేజీ లేక కాలనీలు భారీ అపరిశుభ్రత తావిచ్చింది అని ఇప్పటినుంచి అలా కాకూడదని ముందస్తూ జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేశారు.రాబోయే వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోల కార్యకర్తలు కూడా ఉన్నారు.

# యువతపై ప్రభావం చూపుతున్న ఇంటర్నెట్

యూ జర్ బేస్‌లో ప్రపంచవ్యాప్తంగా 12శాతం వాటాతో ఇండియారెండో స్థానంలో ఉందని 2019 మారీ మీకర్ రిపోర్టు ద్వారా వెల్లడైంది. ఇంటర్‌నెట్ వినియోగంపై రూపొందించిన ఈ నివేదిక ప్రకారం అమెరికా వెలుపల జరిగిన అత్యంత వినూత్నమైన ఇంటర్‌నెట్ కంపెనీగా రిలయన్స్ జియో నిలిచింది. ఈ కంపెనీ చొరవతోనే భారత్‌లో ఇంటర్‌నెట్ విని యోగం గణనీయంగా పెరిగినట్లు మారీ మీకర్ రిపోర్టు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం ఇంటర్‌నెట్ వినియోగంలో 21 శాతం వాటా తో చైనా మొదటిస్థానంలో ఉండగా, ఎనిమిది శాతం వాటాతో అమెరికా మూడోస్థానం పొందింది.చిన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్లలో గేమ్స్ ఆడటమే కాక, ఇంటర్నెట్‌ను విరివిగా వాడుతున్నట్లు ఈ నివేదిక ఆధారంగా తెలుస్తోంది. స్కూలు పిల్లలు కూడా యూ ట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్, టిక్టాక్ లాంటి యాప్లను సులువ్గా తెరిచేస్తున్నారని, వాళ్లకి నచ్చింది చూసేస్తున్నారని ఈ నివేదిక ద్వారా అర్థమవ్తోంది. అందువల్ల దేశం మొత్తం మీద ఇంటర్నెట్ వాడే వాళ్లు 100 మంది ఉంటే అందులో 15 మంది పిల్లలే ఉప యోగిస్తున్నారట. అది కూడా ఐదు నుంచి 11 ఏళ్ల వయస్సున్న వారే ఎక్కువ మంది ఉన్నారని తెలుస్తోంది. మధ్యతరగతి, ఎగువ తరగతి ప్రజల ఇళ్లలో ట్యాబ్, స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్‌లు అందుబాటులో ఉండటం వల్ల కుటుంబ సభ్యులు వాడే రకరకాల ఎలక్ట్రానిక్ పరికరాలు పిల్లలు ఇంటర్నెట్ సాధనాలుగా ఉపయోగిస్తున్నారు.ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తన ' ఇండియా ఇంటర్‌నెట్ 2019 నివేదికలో పై విషయాలను వెల్లడించింది. అయితే పిల్లల గురించే కాదు అసలు దేశంలో ఇంటర్నెట్ వినియోగం ఎలా ఉందో, ఎలాంటి ధోరణులు చోటుచేసుకుంటున్నాయో కూడా ఇందులో వివరించింది. 2018 మార్చి చివరి నాటికి భారతదేశంలో క్రియాశీలక ఇంటర్నెట్ వినియోగదారులు 45.1 కోట్ల మంది ఉన్నారు. ఇంటర్నెట్ వినియోగదార్ల సంఖ్య విషయంలో చైనాది అగ్రస్థానంగా ఉంటే, ఆ తర్వాతి స్థానం భారతదేశానిదే. మనదేశంలో ఇంటర్నెట్ విని యోగిస్తున్న 45.1 కోట్ల మందిలో 12 ఏళ్లు మించిన వాళ్లు 38.5 కోట్ల మంది కాగా, 5 నుంచి 11 ఏళ్ల మధ్య వయసున్న వాళ్లు 6.6 కోట్లుగా ఉన్నారు. దేశంలో ఇంటర్నెట్‌ను వినియో గించే వాళ్లలో మూడింట రెండొంతుల మంది 14ఏళ్ల నుంచి 25ఏళ్ల వయస్సున్నవాళ్లే అయి ఉండటం గమనించదగ్గ విషయం.దీని ద్వారా నేడు భారతీయ యువత ఎంత ఎక్కువగా ఇంటర్నె ట్‌ను ఉపయోగిస్తున్నది అర్థమవ్తున్నది. దేశంలో ఇప్పటివరకు ఇంటర్నెట్ అందుబాటు కేవలం 36 శాతం మాత్రమే. ఐఎఎంఎఐ నివేదిక ప్రకారం పట్టణాలతో సమానంగా గ్రామాల్లో కూడా ఇంటర్నెట్ వినియోగదార్లున్నారు. పట్టణాల్లో 19.2 కోట్ల మంది ఇంటర్నెట్ వాడుతుండగా, అదేసంఖ్యలో గ్రామాల్లో కూడా ఇంటర్నెట్ వినియోగదారులున్నారు.ఇంటర్నెట్ అందుబాటు విషయంలో ఢిల్లీ ముందు వరుసలో ఉంది.ఆ తర్వాతి స్థానాల్లో కేరళ,హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్ ఉన్నాయి. ఇక నగరాల్లో1.17 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగంతో ముంబాయి నగరం మొదటి స్థానంలో నిలిచింది. రెండోస్థానంలో నిలిచిన ఢిల్లీలో 1.12 కోట్ల మంది ఇంటర్నెట్ వాడుతున్నారు. బెంగళూరు, కోల్‌కతా నగరాలు 61 లక్షల మందితో సంయుక్తంగా మూడోస్థానంలో నిలిచాయి.చెన్నై 54 లక్షల మందితో నాలుగోస్థానంలో ఉన్నది. పట్టణ వినియోగదారుల్లో 72 శాతం అంటే దాదాపు 13.9కోట్ల మందిరోజూ ఇంటర్‌నెట్ వినియోగిస్తు న్నారు. గ్రామాల విషయానికి వస్తే ఈ సంఖ్య10.9కోట్లు అనగా 57శాతం మంది. పట్టణాల్లో మూడింట ఒక వంతు మంది గంటకు పైగా వాడుతున్నారు.ప్రస్తుతం భారత్‌లో 560 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులున్నారని 2025 కల్లా ఆ సంఖ్య గణనీయంగా పెరగనున్నట్లు తెలిపింది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తప్పులను కాంగ్రెస్ పార్టీ పై రుద్దడం అన్యాయం



## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి యస్ మస్తాన్ ఖాన్

నంద్యాల ఫిబ్రవరి 9, ( విభారె) :- రాజ్యసభ సభలో మోడీ గారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేసిందని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎస్ మస్తాన్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. గత ఏడు సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ గారు ఆంధ్ర రాష్ట్రానికి చిన్నచూపు చూస్తూ విభజన బిల్లులో ఉన్న అంశాలను తీర్చలేకపోవడం మోడీ గారు ఆంధ్ర రాష్ట్రానికి తిరుమల సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి మాట మార్చడం అన్ని అంశాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్న డ్రామాలను ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు. ఏడు సంవత్సరాల పరిపాలన వ్యవధిలో విభజన బిల్లులో ఉన్న ఏ ఒక్క అంశమైనా పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యారని వారు విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ పార్టీపై రుద్దడం మానుకోవాలని హితవు పలికారు.

## హిజాబ్ తో బిజెపి అసలు రూపం బయటపడింది.....

### సెక్యులర్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్న బిజెపి.....

కడప ఫిబ్రవరి 9, ( విభారె) :హిజాబ్, కాషాయం కండువాల వివాదం ముదురిపోవడానికి బీజేపీ తను అనుకున్నది అమలు చేసేందుకే ప్రయత్నిస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసి బాదుల్లా ఆరోపించారు.బుధవారం హోచిమిన్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇన్సాఫ్ నాయకులు హుస్సేన్ సమక్షంలో బాదుల్లా మాట్లాడుతూ హిజాబ్ ధరించడంపై వివాదం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులను దాటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో మధ్యప్రదేశ్, పుదుచ్చేరి లో బయటపడింది

# అవసరమైన చోట్ల వెంటనే మరమ్మతులు చేపట్టండి

## క్యూకాంప్లెక్స్, లడ్డుప్రసాదల కౌంటర్లు,పరిశీలించిన కార్యనిర్వహణాధికారి

శ్రీశైలం ఫిబ్రవరి 9, ( విభారె) ఫిబ్రవరి 22 నుండి మార్చి 4వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు,చేయబడుతున్నాయి.ఇందులో భాగంగా కార్యనిర్వహణాధికారివారు, ఇంజనీరింగ్, ఆలయం, లడ్డుప్రసాదాల విక్రయం భద్రతా విభాగాల అధికారులతో కలసి క్యూకాంప్లెక్స్ లడ్డూ ప్రసాదాల క్యూలైన్లు, లడ్డూ ప్రసాదాల విక్రయ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ క్యూ కాంప్లెక్స్ లోని కంపార్ట్ మెంట్లలోని ఫ్లోరింగునకు ఎలాంటి పగుళ్ళు లేకుండా వెంటనే అవసరమైన చోట్ల తగిన మరమ్మతులు చేయాలని ఆదేశించారు.అదే విధముగా క్యూకాంప్లెక్స్ లోని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. అన్ని శౌచాలయాలలో కూడా నిరంతరం నీటి సరఫరా ఉండే విధముగా చర్యలు చేపట్టాలన్నారు.కాంప్లెక్స్ లోని మంచినీటి కుళాయిలు, వాష్ బేసిన్లు అన్ని కూడా వినియోగానికి అందుబాటులో వుండే విధముగా చర్యలు చేపట్టలన్నారు.క్యూకాంప్లెక్స్ లో అవసరమైన చోట్ల సూచన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కోవిడ్ నివారణకు చర్యలకు సంబంధించిన బోర్డులను కూడా విరివిగా ఏర్పాటు చేయాలని శ్రీశైల ప్రభ విభాగాన్ని ఆదేశించారు.కాగా క్యూకాంప్లెక్స్ నందు మొత్తం 16 కంపార్టుమెంట్ల ద్వారా ఉచిత దర్శనానికి అవకాశం కల్పించబడుతుంది. అదేవిధంగా ఈ కంపార్టుమెంట్ల ద్వారా భక్తులను శీఘ్రదర్శనానికి (రూ.200/-) ల టికెటు అనుమతించడం జరుగుతుంది.అదేవిధంగా అన్నదానభవన ప్రాంగణంలో లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాలను పరిశీలించారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న కౌంటర్లతో పాటు ఉత్సవ సమయంలో 10 నుండి 15 దాకా అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీటిలో కొన్ని కౌంటర్లను ప్రత్యేకంగా మహిళలకు కేటాయించాలన్నారు.

# 'నువ్వలా' వీడియో: 'డీజే టిల్లు' లో హీరో పాడిన బ్యూటిఫుల్ మెలోడీ..!




సిద్ధు జొన్నలగడ్డ - నేహాశెట్టి హీరోహీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం "డీజే టిల్లు". 'అట్లుంటది మనతోని' అనే ట్యాగ్ లైన్ తో వస్తోన్న ఈ సినిమాని ఫిబ్రవరి 12న విడుదల చేయనున్నారు. యూత్ ని ఆకట్టుకునే టీజర్ - ట్రైలర్ మరియు పాటలు ఈ సినిమాపై మంచి బజ్ ని క్రియట్ చేశాయి. మూవీ ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా 'నువ్వలా' అనే వీడియో సాంగ్ ని మేకర్స్ రిలీజ్ చేసారు.'నీ కనులను చూసానే.. ఓ నిమిషం లోకం మరిచానే.. నా కలలో నిలిచావే.. నా మనసుకు శ్వాసై పోయావే.. నీ పరిచయమే ప్రేమే పోయే..' అంటూ సాగిన ఈ మెలోడీ శ్రోతలను ఆకట్టుకుంటోంది. హీరోయిన్ ప్రేమలో మునిగితేలిన డీజే టిల్లు.. ఆమెతో గడిపిన క్షణాలను జ్ఞాపకాలను ఈ పాటలో నెమరు వేసుకుంటున్నారు. శ్రీచరణ్ పాకాల ఈ గీతానికి అద్భుతమైన ట్యూన్ కంపోజ్ చేసారు.'డీజే టిల్లు' చిత్రానికి కథ - స్క్రీన్ ప్లే - డైలాగ్స్ రాసిన హీరో సిద్ధు జొన్నలగడ్డ.. 'నువ్వలా' పాటను స్వయంగా ఆలపించడం విశేషం. 'క్షణం' దర్శకుడు రవికాంత్ పేరపు ఈ గీతానికి సాహిత్యం అందించడం గమనార్హం. మొత్తం మీద డీజే టిల్లు టైటిల్ సాంగ్ - 'పటాస్ పిల్లా' పాటల మాదిరిగానే తాజాగా వచ్చిన మెలోడీ కూడా ఇన్స్టెంట్ చార్ట్ బస్టర్ గా నిలిచించి."డీజే టిల్లు" సినిమాతో విమల్ కృష్ణ ఇండస్ట్రీకి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ మీద సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎస్ఎస్ థమన్ ఈ సినిమాకు బ్యాగ్రౌండ్ స్కోర్ కంపోజ్ చేశారు. సాయి ప్రకాష్ ఉమ్మడిసింగు సినిమాటోగ్రఫీ అందించగా.. అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరించారు. నవీన్ నూలి ఎడిటింగ్ వర్క్ చేశారు.లవ్ - ఫన్ అంశాలతో యూత్ ఫుల్ హిలేరియస్ ఎంటర్టైనర్ గా "డీజే టిల్లు' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో సిద్ధు జొన్నలగడ్డ విలక్షణమైన పక్కా హైదరాబాదీ కుర్రాడిగా సందడి చేయనున్నారు. ప్రిన్స్ సిసిల్ - బ్రహ్మాజీ - ప్రగతి - నర్రా శ్రీనివాస్ - కిరీటి ఈ సినిమాలో ఇతర పాత్రలు పోషించారు. వాలెంటైన్స్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.


# పుష్పా.. ఇలాంటి పోస్టర్లే కొంప ముంచేది

కొన్నిసార్లు పోస్టర్ల మీద కలెక్షన్ల నంబర్లు చూస్తుంటే దిమ్మదిరిగిపోతుంటుంది. కొంత వరకు హైప్ చేసి చూపించడం వరకు ఓకే కానీ.. వాస్తవానికి పొంతన లేకుండా నంబర్లు వేస్తేనే కామెడీగా ఉంటుంది. గతంలో కొన్ని పెద్ద సినిమాలకు పోస్టర్ల మీద వేసిన కలెక్షన్ల ఫిగర్లు ఎంత వివాదాస్పదం అయ్యాయో తెలిసిందే. ఈ నంబర్లు చూసి ఐటీ అధికారులు ఆ చిత్ర నిర్మాతల ఇళ్లపై దాడులు చేయడం.. ఊరికే ప్రచారం కోసమే అలా పోస్టర్లు రిలీజ్ చేశామని.. వాస్తవానికి వచ్చిన కలెక్షన్లు తక్కువ అని వివరణ ఇచ్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్ లాంటి కొందరు హీరోలు కలెక్షన్ల ఫిగర్లతో పోస్టర్లు రిలీజ్ చేయకూడదని.. దాని గురించి అనవసర చర్చ వద్దన్న నిర్ణయానికి వచ్చారు. ఐతే కొందరు స్టార్ హీరోలను మాత్రం ఈ కలెక్షన్ల మోజు వదలట్లేదు. అల్లు అర్జున్ కొత్త సినిమా 'పుష్ప'కు మొదట్నుంచి కలెక్షన్ల వివరాలు పెంచి చూపిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయినా చిత్ర బృందం దగ్గట్లేదు.తాజాగా 'పుష్ప' వరల్డ్ వైడ్ కలెక్షన్లు రూ.365 కోట్లంటూ ఒక పోస్టర్ రిలీజ్ చేశారు. అది చూసి అంతా అవాక్కవుతున్నారు. 'పుష్ప' భారీ వసూళ్లు సాధించిన మాట వాస్తవం. డివైడ్ టాక్ తట్టుకుని అన్ని భాషల్లో ఘనవిజయాన్నందుకున్న మాటా నిజం. కానీ మరీ రూ.365 కోట్ల వసూళ్లంటేనే అతిశయోక్తిలా అనిపిస్తోంది. ఓవైపు ఆంధ్రాలో టికెట్ల వ్యవహారం ఎంత చర్చనీయాంశం అవుతోందో తెలిసిందే.టికెట్ల రేట్లు తగ్గించడం వల్ల నష్టాలు వస్తున్నాయని నిర్మాతలు మొత్తుకుంటుంటే.. అక్కడ పేర్ని నాని లాంటి మంత్రులు ఇలా హైప్ చేసి చూపిస్తున్న కలెక్షన్ల లెక్కలే తెరపైకి తెస్తున్నారు. పోస్టర్ల మీద ఇంత పెద్ద ఫిగర్లు వేస్తున్నారు. మళ్లీ నష్టమంటున్నారు. మీరు చెప్పిన లెక్కల ప్రకారం అసలు పన్నులు కట్టారా అని ప్రశ్నిస్తున్నారు. ఇంత భారీగా వసూళ్లు వస్తుంటే మళ్లీ టికెట్ల రేట్లు పెంచడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి తరుణంలో కాస్త సంయమనం పాటించకుండా ఇలా భారీ ఫిగర్లతో పోస్టర్లు రిలీజ్ చేయడం ద్వారా ఏం సంకేతాలిస్తున్నట్లో?



# హరి హర వీరమల్లు కోసమేనా పవన్ ఇలా..!

పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఉన్నా కూడా ఏమాత్రం ఆయన గ్లామర్ తగ్గలేదు అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. రాజకీయాల్లో భాగంగా ఎప్పుడు మీడియా ముందుకు రావడం చేస్తున్నాడు. సినిమా తారలు ఎప్పుడు మీడియా ముందుకు రావడం వల్ల ఇమేజ్ తగ్గే అవకాశాలు ఉన్నాయనే



అభిప్రాయం ఉంది. కాని పవన్ కళ్యాణ్ ఎప్పుడు రాజకీయ కార్యక్రమం లేదా మరే కార్యక్రమం కోసం వచ్చినా కూడా ఆయన లుక్ గురించి క్రేజీగా చర్చించుకోవడం మనం చూస్తూనే ఉన్నాం.తాజాగా పవన్ కళ్యాణ్ ముచ్చింతల్ లో ఏర్పాటు చేసిన సమతా మూర్తి విగ్రహంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన లుక్ అందరిని ఆకట్టుకుంది. ఇటీవల పవన్ కళ్యాణ్ కు సంబంధించిన ప్రతి సమావేశంలో కూడా లుక్ చాలా కూల్ గా ఉందంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.భీమ్లా నాయక్ సినిమా ను పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ త్వరలోనే హరి హర వీరమల్లు సినిమా సూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నాడు. కనుక కాస్త జుట్టు పెంచి లుక్ ను మార్చుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ కొత్త తరహా లుక్ ఖచ్చితంగా హరి హర వీరమల్లు కోసం అంటూ అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దర్శకుడు క్రిష్ హరిహర వీరమల్లు సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇప్పటికే సగం పూర్తి చేశాడు. బ్యాలన్స్ వర్క్ ను మార్చి లో పూర్తి చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ను ఈ లుక్ లో చూసిన అభిమానులు ఖచ్చితంగా హరి హర వీరమల్లు సినిమాలో ఆయన లుక్ మరో లెవల్ లో ఉండటం ఖాయం అన్నట్లుగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ లో పోలీస్ గా కనిపించబోతున్నాడు. ఇక భీమ్లా నాయక్ సినిమాలో మెఘలాయిల కాలంలోని ఒక దొంగ పాత్రలో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు ఇలాంటి ఒక పీరియాడిక్ సినిమాను చేయలేదు. కనుక ఈ సినిమా ఆయన అభిమానులకు చాలా ప్రత్యేకం అనడంలో సందేహం లేదు.సినిమా షూటింగ్ ను చకచక పూర్తి చేసి ఇదే ఏడాది ద్వితీయార్థం లో విడుదల చేయాలనే పట్టుదలతో క్రిష్ వర్క్ చేస్తున్నాడు. మరి ఆయన భావించినట్లుగా ఈ ఏడాదిలో సినిమా ను విడుదల చేయడం సాధ్యమా అనేది చూడాలి. ఎందుకంటే పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండటంతో పాటు కరోనా వల్ల అనుకున్న ప్రకారం షెడ్యూల్స్ జరగక పోవచ్చు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్.అందుకే విడుదల విషయంలో కాస్త అటు ఇటు అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఎప్పుడు విడుదల అయినా కూడా హరి హర వీరమల్లు సినిమా మరో రేంజ్ ఎంటర్ టైన్మెంట్ ను అభిమానులకు అందిస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

# భారత టెస్ట్ జట్టులో చోటు దక్కదని తెలిసి సాహా కీలక నిర్ణయం



కెరీర్ చరమాంకంలో ఉన్న టీమిండియా వెటరన్ వికెట్ కీపర్, బెంగాల్ ఆటగాడు వృద్ధిమాన్ సాహా కీలక నిర్ణయం తీసుకున్నాడు. త్వరలో ప్రారంభంకాబోయే రంజీ సీజన్‌కు అందుబాటులో ఉండట్లేదని ప్రకటన చేశాడు. వ్యక్తిగత కారణాల చేత రంజీల నుంచి తప్పకుంటున్నట్టు వెల్లడించాడు. అయితే ఈ నిర్ణయం వెనుక వేరే కారణాలు ఉన్నాయని తెలుస్తోంది. వచ్చే నెలలో శ్రీలంకతో స్వదేశంలో జరగబోయే టెస్ట్ సిరీస్‌కు సెలక్షన్ కమిటీ అతన్ని పరిగణలోకి తీసుకోవట్లేదని బీసీసీఐ ముఖ్య అధికారి ఒకరు అతనితో నేరుగా చెప్పారట. పంత్‌కు ప్రత్యామ్నాయంగా కేఎస్ భరత్‌కు అవకాశమివ్వాలని సెలెక్టర్లు డిసైడ్ చేశారని సదరు అధికారి సాహాకు వివరించాడట. ఇది తెలిసే సాహా రంజీల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు అతని సన్నిహితులు చెబుతున్నారు. ఎలాగూ టీమిండియాలో చోటు దక్కదు.. ఇక రంజీలు ఆడి ఏం ప్రయోజనమని సాహా వారి వద్ద వాపోయినట్లు సమాచారం. కాగా, 39 ఏళ్ల సాహా చివరిసారిగా న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఆడాడు. అప్పుడు రెగ్యులర్ వికెట్‌కీపర్ రిషబ్ పంత్‌కు విశ్రాంతినిచ్చిన సెలెక్టర్లు.. సాహాకు అవకాశమిచ్చారు. అయితే, ఆ సిరీస్‌లో అతను పెద్దగా రాణించకపోవడంతో దక్షిణాఫ్రికా పర్యటనకు తిరిగి పంత్‌నే వికెట్‌కీపర్‌గా ఎంపిక చేసింది బీసీసీఐ. మరోవైపు పంత్‌కు సబ్‌స్టిట్యూట్‌గా యువ ఆటగాడు కేఎస్ భరత్‌ను బీసీసీఐ ఎంకరేజ్ చేస్తున్నట్లు స్పష్టమవడంతో సాహా పూర్తిగా వైరాగ్యంలోని మునిపోయినట్లు తెలుస్తోంది. టీమిండియాకు ఆడాలన్న కసి అతనిలో ఉన్నా వయసు మీద పడటంతో బీసీసీఐ అతన్ని పక్కకు పెట్టింది. ఈ నేపథ్యంలోనే సాహా రంజీల నుంచి పూర్తిగా వైదొలగాలిని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, భారత్-శ్రీలంక జట్ల మధ్య మార్చి 3 నుంచి టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఇరు జట్లు రెండు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనున్నాయి. తొలి టెస్ట్ మార్చి 3 నుంచి మొహాలీ వేదికగా, రెండో టెస్ట్ మార్చి 12 నుంచి బెంగళూరులో జరగనుంది. టీమిండియా తరఫున 40 టెస్ట్‌లు ఆడిన సాహా.. 1353 పరుగులు చేశాడు. ఇందులో మూడు శతకాలు ఉన్నాయి. వికెట్ కీపర్‌గా అతను104 మందిని పెవిలియన్ కు పంపాడు. ఇందులో 92 క్యాచ్‌లు, 12 స్టంప్ అవుట్‌లు ఉన్నాయి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**